నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 27, ఫిబ్రవరి 2025 16 పేజీలు






# ఛాయా సోమేశ్వరుని దర్శించుకున్న స్మిత సబర్వాల్

**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 26**
మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంక వర్గీస్ ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లు బుధవారం నల్గొండ జిల్లా కేంద్రానికి

2వ పేజీలో..

# రాష్ట్రం అన్ని విధాలా.. అభివృద్ధి చెందాలి

- మేళ్లచెరువు తిరునాళ్ల జాతర రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండాలి
- మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి
- శివనామ స్మరణతో మార్మోగిన మేళ్లచెరువు శ్రీస్వయంభు ఆలయం

**మేళ్లచెరువు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్స వముల కార్యక్రమా ల్లో భాగంగా తొలి అభిషేకములను తెల్లవారుజామున 4 గం.లకు మంగళవాయిద్యాలతో, మేళతాళాలతో, వేదమంత్ర పఠనములతో శాస్రోక్తంగా అంగరంగ వైభవంగా అభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతిరెడ్డి దంపతులు తొలి అభిషే కములో పాల్గొని తీర్ద



# పోలింగ్ నిర్వహణకు.. అంతా సిద్ధం

**పోలింగ్ విధుల్లో రెండు వేల మంది సిబ్బంది**

- పోలింగ్ కేంద్రాలకు తరలిన మెటీరియల్, సిబ్బంది
- గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు 144వ సెక్షన్ అమలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 25,797 మంది ఓటర్లు
- 200 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- నేడు ప్రత్యేక సెలవు
- పోలింగ్ పకడ్బందీగా నిర్వహణకు చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**
నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నేడు ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం నాలుగు గంటలకు






# సవాలక్ష.. కొర్రీలు

- రైతుల దరి చేరని భరోసా నిధులు
- అంతా గందరగోళం
- అన్నదాల్లో ఆందోళనలు
- విస్తీర్ణంలో సెంటు భూమి ఎక్కువ ఉన్న భరోసా గయాబ్

**భువనగిరి, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన రైతు భరోసా పొందడానికి క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్వే నెంబర్‌లలో సెంటు విస్తీర్ణం ఉండాల్సిన భూమి కన్నా పొరపాటును నమోదైతే చాటు సదరు సర్వే నెంబర్‌లలోని రైతులందరూ రైతు భరోసా నిధులకు దూరం అయ్యారు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నెలకొంది. అసలే అదును దాటి దొరికిన చోటెల్లా అప్పు సప్పు చేసి వ్యవసాయ సేద్యానికి శ్రీకారం చుట్టిన అన్నదాతలు ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసాపై పెట్టుకున్న గంపెడు ఆశలపై ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 26**
ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రసాదములు స్వీకరించారు. తొలుత ఆలయ మర్యాదలతో, వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి పద్మావతిరెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్తమ్ దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలని, పాడిపంటలు రాష్ట్రమంతటా పుష్కలంగా లభించాలని, మేళ్లచెరువు తిరునాళ్ల జాతర రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండాలని, శివ పార్వతులను ప్రార్థించుకున్నామని కోరుకున్నామని అన్నారు. జాతీయస్థాయి ఒంగోలు కోడెల బల ప్రదర్శన, ఎద్దుల పందేల కార్యక్రమాలను, అన్న ప్రసాదవితరణ కార్యక్రమాలను కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మా వతి ఉత్తమ్‌రెడ్డి ప్రారంభించారు. తెల్లవారుజామున తొలుత గణపతిస్వామివారికి అర్చనలు, ప్రార్థనలు నిర్వహించి శివపార్వతులకు, గంగమ్మ తల్లికి, శ్రీస్వయంభు శివలింగమునకు ఏకాదశ మహన్యాస పూర్వక రు ద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళహారతులు, మహ శివరాత్రి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిషేకములు 5 రోజులపాటు నిరంతరం కొనసాగుతాయి. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసింది. శివనామ స్మరణ తో ఆలయమంతా మార్మోగుతుంది. మేళ్లచెరువు గ్రామం అంతా బంధుమిత్రులతో, భారీ సంఖ్యలో భక్తులతో కళకళలాడుతున్నది. తొలి అభిషేక ప్రారంభ కార్యక్ర మాల్లో మంత్రి దంపతులతోపాటు దేవాదాయశాఖ సహాయ కమీషనర్ భాస్కర్,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,రాష్ట్రస్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్త పోశం నర్సి రెడ్డి, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు,డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్‌రెడ్డి, డీపీవో నారాయణరెడ్డి,డీఎల్పీవో యాదగిరి,తహసిల్దార్ పోలేని జ్యోతి,ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,కిష్టపాటి వెంకటరెడ్డి,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కొట్టె పద్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,గాయం గోపిరెడ్డి,కాకునూరు భాస్కర్‌రెడ్డి,శెట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణారెడ్డి,బోగాల కొండారెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి,వెంకటరెడ్డి,వెంకటరా ంరెడ్డి,వేడిపాల శంకర్‌రెడ్డితోపాటు అనేక మంది అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

పోలింగ్ ముగుస్తుంది. ఈ మేరకు శాసనమండలి నియోజకవర్గ పరిధిలోని 12 నియోజకవర్గాల్లో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని సౌకర్యాలు కల్పించి ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు 1100 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్నారు. సుమారు 1000 మంది పోలీసులను బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో ఎవరు ఉండకూడదు. ఈ మేరకు నిరంతర పోలీస్ పర్యవేక్షణ ఉంటుంది. సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి పోలింగ్ పకడ్బందీ గా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. నేడు జరిగే పోలింగ్ లో 25,797 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ లో భాగంగా బుధవారం ఆ యా డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ నుండి మెటీరియల్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలిరారు. గట్టి పోలీసు బందోబస్తు మధ్య సిబ్బంది మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్ళినప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్ కు వచ్చేవరకు పోలీసు బందోబస్తు ఉంటుంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో తక్కువ మంది ఓటర్లు నమోదు అయ్యారు. అయినప్పటికీ పోలింగ్ సమయం ముగిసేంతవరకు సిబ్బంది కేంద్రాల్లో ఉండాల్సిందేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఆరుగురు ఓటర్లు మాత్రమే ఉన్నారు. తక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలలో మధ్యాహ్న సమయానికి పోలింగ్ నూరు శాతం పూర్తి అయినప్పటికీ సాయంత్రం 4:00 వరకు సిబ్బంది విధుల్లో ఉండాలని అధికారులు ఆదేశించారు. ఆయా జిల్లాల కేంద్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ గట్టి భద్రతా నడుమ పోలింగ్ కేంద్రాలకు చేర్చారు. నేటి సాయంత్రం నాలుగు గంటల తర్వాత బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్కు తీసుకువస్తారు. ఆ తర్వాత స్ట్రాంగ్ రూముల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరుస్తారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచల పోలీస్ భద్రత ఉంటుంది. నేటి రాత్రి వరకు బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్కు తరలించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వాహనాలు నల్లగొండ చేరుకోవడానికి సమయం పట్టే అవకాశం ఉంటుంది. పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరిన వాహనము మధ్యలో ఎక్కడ ఆగటానికి వీలు నేరుగా రిసెప్షన్ సెంటర్కు వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారికి ఈనెల 27న ప్రత్యేక సెలవు ప్రకటించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్స్ ఉన్న కళాశాలలు పాఠశాలలకు కార్యాలయాలకు కూడా సెలవు ప్రకటించారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఒక మైక్రో అబ్జర్వర్ సెక్టోరల్ ఆఫీసర్ ను నియమించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో కూడిన బృందాలను కూడా నియమించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రథమ చికిత్స మందులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి ఓటు వేయవచ్చు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. స్ట్రైకింగ్ ఫోర్స్ తో పాటు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. రూట్ మొబైల్ ఆర్మీ పార్టీలను కూడా నియమించారు. ఆయా జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా పోలింగ్ జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆయా జిల్లాల కలెక్టర్లు బుధవారము తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి తరలించే తీరును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎమ్మెల్సీ శాసనమండలి పరిధిలో సిద్దిపేట జనగామ హన్మకొండ వరంగల్ మహబూబాబాద్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి, ఖమ్మం భువనగిరి సూర్యాపేట నల్లగొండ జిల్లా లు ఉన్నాయి. 12 జిల్లాల్లో 25,797 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 14 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను ఎన్నికల సంఘం నియమించింది. 252 మంది ప్రిసైడింగ్ అధికారులు, 743 మంది ఎన్నికల అధికారులు, సూక్ష్మ పరిశీలకులు 252 మందిని నియమించారు. ఫిర్యాదుల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 1800 4 25 1442 అందుబాటులో ఉంచారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. హనుమకొండ జిల్లాలో 8, వరంగల్ జిల్లాలో ఆరు, నల్లగొండలో 5, భద్రాద్రి కొత్తగూడెంలో నాలుగు, ములుగు జిల్లాలో మూడు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అదనపు బలగాలను ఏర్పాటు చేశారు.మార్చి 3న కౌంటింగ్ జరుగుతుంది. కౌంటింగ్ పూర్తికాగానే ఫలితం ప్రకటిస్తారు.

## ఛాయా సోమేశ్వరుని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేసిన స్మిత సబర్వాల్

(మొదటి పేజీ తరువాయి..)

సమీపంలో ఉన్న పానుగల్ ఛాయసోమేశ్వరాలయానికి వచ్చి ఛాయా సోమేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి స్వాగతం పలికారు. పూజల అనంతరం ప్రసాదాలు అందజేశారు.

## గ్రామపంచాయతీకి ఎల్ఈడి బల్బులు అందజేత

హుజూర్‌నగర్

రూరల్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త :

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామపంచాయతీ కి గ్రామానికి చెందిన బానోతు చంటినాయక్ రూ 5000విలువైన 30 ఎల్ఈడి బల్బులు వోల్డర్లు , కేబుల్స్‌లు జిపి సిబ్బందికి బుధవారం అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు వీధుల్లో కొద్దిరోజులుగా వీధిదీపాలు వెలగకపోవడంతో పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . అయినా వారు పట్టించుకోవడం లేదని చెప్పారు.ఆ వీధులలో ప్రజలు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారని తనవంతు సహాయంగా గ్రామపంచాయతీ సిబ్బంది అరిబండి నవీన్ కు



ఎల్ఈడి బల్బులు ఇతర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చంటినాయక్ అన్నారు .తాను ఓ ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీ లో పనిచేస్తున్నా గ్రామానికి పలు సేవలు చేస్తుండడంతో గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు . ఈ కార్యక్రమంలో జింకల శ్రీనివాసు , కుక్కడపు ఉషి బాబు,తుళ్ళూరి వెంకటేష్,ఉద్దగిరి లక్ష్మీనారాయణ, దుబాసు వీరస్వామి, తుళ్ళూరి వీరస్వామి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సవాలక్ష కొర్రీలు

(మొదటి పేజీ తరువాయి..)

నీళ్ళు చల్లినట్లు అయ్యింది. ప్రభుత్వం ఒకవైపు సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించి సేద్యం చేసుకునే రైతులందరికి ఎకరాకు రూ.12వేల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని స్పష్టమైన విధివిధానాలను ప్రకటించింది. జనవరి 21 నుంచి 24 వరకు క్షేత్రస్థాయిలో రైతు భరోసా వివరాలను సేకరించి అర్హులైన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. ఇదిలా ఉండగా ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే 4 పథకాల అమలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 71 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా గుర్తించింది. ఇందులో 82,469 మంది రైతులకు గాను రూ.110.92కోట్ల నిధులను ఉమ్మడి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా గత నెల 26న రైతుల ఖాతాలో జమ చేసింది. కాగా మిగిలిన గ్రామంలోని రైతులకురైతు భరోసా నిధులను జమ చేయడానికి అధికార యంత్రాంగం సవాలక్ష కొర్రీలకు గురి చేస్తుంది. ఏ ఒక్క సర్వే నెంబర్లో అయిన సెంటు విస్తీర్ణం అదనంగా నమోదైన అందులోని విస్తీర్ణం కలిగిన రైతులందరికి రైతు భరోసా నిధులు జమకు నోచుకోకుండా పోవడంతో అన్నదాతల్లో తీవ్ర ఆందోళనలు మొదలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్ గ్రామాల కింద ఎంపిక చేసిన 17 గ్రామాల్లో గల 17,644 మంది రైతులకు గాను రూ.26.95కోట్ల నిధులను గత నెల 26న రైతుల ఖాతాల జమ చేసింది. ఇప్పటి వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,51,575 మందికి రూ.122.17కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్టు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటి వరకు సుమారుగా 50 శాతం రైతులకు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి 20 గుంటలు, ఎకరంలోపు విస్తీర్ణం కలిగిన రైతులకు సర్వే నెంబర్లలో ఉండాల్సిన విస్తీర్ణం కంటే కుంట భూమి ఎక్కువ ఉన్న బక్కచిక్కిన బక్క రైతులకు రైతు భరోసా నిధులు అందకుండా పోయాయి. ఇదే యాదాద్రి జిల్లాలో 318 గ్రామాల్లో 20,277 ఎకరాల భూమి విస్తీర్ణం సాగుకు యోగ్యం లేనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి ప్రభుత్వం పైలెట్ గ్రామాల కింద గుర్తించిన 17 గ్రామాల్లోని ఎటువంటి కొర్రీలు పెట్టకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన అధికారులు తమ వరకు వచ్చే సరికి ఎందుకు కొర్రీలు పెడుతున్నారని సంబంధిత అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పకుండానే దాటవేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే నెంబర్లలో హెచ్చు తగ్గులు ఉన్న విస్తీర్ణం జోలికి వెళ్లకుండా రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులను జమ చేసి క్షేత్రస్థాయిలో అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను చెక్ పెట్టేందుకు ఏ మేరకు స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

## ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని ,ఓ ఆర్ ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ ,పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు .సన్నని, వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు వాడటం, సూర్యరశ్మి తలపై తగలకుండా టోపీ ,టవల్ వంటివి ధరించడం చేయాలని చెప్పారు . ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎక్కువగా వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ,ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఓ ఆర్ ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు . అలాగే ఐసిడిఎస్ ,ఇతర శాఖలలో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని ,వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ను సంప్రదించాలని, సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.డి సి హెచ్ ఎస్ మాత్య నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

పెద్దవూర ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం పెద్దవూర మండలం, చింతపల్లి గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా చింతపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దున్న ఇద్దాసు గారి జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు (నగదు) అందజేశారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభి నందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్ర గల దున్న ఇద్దాసును స్మరించు కుంటూ ప్రతి ఏటా జాతర్లను నిర్వహించడం అభినంద˘నీయమన్నారు. క్రీడాకారులు ఆటలో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి పద్మావతి సంజీవరెడ్డి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ అబ్బాస్,వికారాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్కెపల్లి ఆంజనేయులు,దున్న సురేష్, మండల యువ నాయకులు సత్యనారాయణ యాదవ్, మరియు గ్రామస్తులు, క్రీడాకారులు,క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

పెద్దవూర ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



దైవ చింతలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు.. పెద్దవూర మండలం, తేప్పలమడుగు గ్రామంలో శ్రీ మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజ ర య్యారు.దేవాలయ ప్రథమ వార్షికోత్సవం, మహాశివరాత్రి పండగ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ గారిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అనుముల యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్,జిల్లా బి.ఆర్.యస్ నాయకులు నాగేండ్ల కృష్ణారెడ్డి,దేవాలయ చైర్మన్ గంగరాజు, వైస్ చైర్మన్ సైదులు,కమిటీ సభ్యులు కుంటిగొర్ల రాజశేఖర్ యాదవ్, మాజీ సర్పంచులు కుంటిగొర్ల చెన్నయ్య, మహిళా నాయకురాలు చామాల శ్యామల,ఈరబోయిన వెంకటయ్య, మరియు జానపాటి లక్ష్మయ్య, పల్లెబోయిన శంకరయ్య, జగ్గయ్య,తరి మల్లయ్య, రాంబాబు,యాదయ్య గౌడ్, పల్లెబోయిన రమేష్, మల్లేష్, రామకృష్ణ, మరియు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బగుడు శివయ్యను దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26:





మండల పరిధిలోని రంగుండ్ల గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని భగుడు శివయ్యను దర్శించుకు న్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మహాశివరాత్రి పండగ సందర్భంగా శివయ్యను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమశివుని కరుణ కటాక్షాలతో నాగార్జునసాగర్ నియోజకవర్గ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారి కిషన్ తాజా మాజీ జెడ్పిటిసి ఆంగోతూ సూర్య భాషా నాయక్,మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,తాజా మాజీ సర్పంచ్ కోటియా నాయక్, పెద్దబావి తండా తాజా మాజీ సర్పంచ్ జయరాం నాయక్, రంగుడ్ల తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంగోతు బాబురావు నాయక్, తండా వాసులు శీను నాయక్,శంకర్ నాయక్, సర్దార్ నాయక్,ఆంగోతూ శ్రీను నాయక్, ధరావతు స్వామి నాయక్,మంగ్తా నాయక్,చందన్, మహేష్ నాయక్, సర్దార్ నాయక్, భక్తులు మరియు తండావాసులు,పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి26



నిడమనూరు మండలం లో ని వెంగన్న గూడెం స్టేజి వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర దేవాలయ కళ్యాణ మహోత్సవానికి శివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి పాల్గొన్నారు. బాలాపురం గ్రామస్తులు బొమ్ము సైదయ్య వారి కుమారులు బొమ్ము రాంబాబు, కోటేష్ మహ అన్నదాన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు ప్రారంభించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు రామలింగేశ్వర దేవాలయం సందర్శించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడమనూరు మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వల్లబ్ రెడ్డి, మేరెడ్డి స్ఫూర్తి, కొండారు చంద్రశేఖర్, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, నందికొండ మట్టారెడ్డి, అర్వ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన వల్లభ రెడ్డి



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26:** మండల పరిధిలోని రాజవరం గ్రామంలో బుధవారం మహాశివరాత్రి పార్వదినం ఉత్సవాలల్లో భాగంగా రాజవరం యువత ఆధ్వర్యంలో నిర్వహించిన్న రాజవరం గ్రామీణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా. ముఖ్య అతిథులుగా యడవెల్లి వల్లభ రెడ్డి గడ్డం సాగర్ రెడ్డి ఎస్ఐ.వీరశేఖర్ ఎంపీటీసీ నెమలి శ్రీధర్ రెడ్డి విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన శ్రీ మల్లపాయ బ్రహ్మారాంభిక మల్లప్ప సామెత స్వాముల వార్ల కల్యాణ మహోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పొట్టిల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సోదరాభవంతో( కలిసిమెలసి విజయవాతంగా నిర్వహించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు మళ్ళీ నజీర్ పరిపూర్ణ చారీ శివ ప్రసాద్ మహేష్ సాయిరాజు సాయి మక్తర్ షాకూర్ యాది గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు దేగ్గె అంజి డి ఎస్ పోలరాజ్ చిన్న మల్లయ్య మైసూర్ చిన్న మైసూర్ ఆంజనేయులు పాల్గొనడం జరిగింది

## నాయకుని తండా వాసికి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26:



మండల పరిధిలోని నాయకుని తండా కి చెందిన మేరవత్ స్వామి జీజ ల కుమారుడు మేరావత్ భాను. గైడ్ ప్రొపెసర్. డి .రవీందర్ గుప్తా చేతులమీదుగా ఉస్మానియా యూనివర్సిటీలో భౌతిక శాస్త్ర విభాగంలో అయ నసింథసిస్ క్యారెక్టరైజేషన్ మ్యాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ లాంథనం డోప్డ్ కోబాల్ట్, ఎర్బియం డోపేడ్ మెగ్నిషియం కాపర్, హోల్మియం డోపెండ్ మెగ్నిషియం కాపర్ నానో ఫర్రీట్స్ లో టెంపరేచర్ సిట్రేట్ సోల్ జెల్ ఆటో కంబుషన్ మెథడ్ పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు ప్రస్తుతం అయన చదువుకున్న పాఠశాలలో నే ఉపాధ్యాయులుగా పనిచేస్తు డాక్టరేట్ పొందారు వీరిని ఎం ఈ ఓ శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం జార్జ్ అమృత్తయ్య పీడీ సత్యనారాయణ లక్ష్మి రామ్ వినయ్ కుమార్ సాయిబాబా రామ్ కుమారస్వామి శైలజ అనిత సరోజినీ గౌసియా అటెండర్ జానీ పాషా వారి తండా వాసులు డాక్టర్ జి వినోద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే బాలు నాయక్ ప్రొఫెసర్ జి లక్ష్మణ్ నాయక్ తదితరులు అభినందించారు

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:** మహాశివరాత్రి పురస్కరించుకొని అనుమల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయం లో, హాలియాలోని శివాలయంలో బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటేత్తారు. స్వామివారిని దర్శించుకొని అక్కడ నిర్వహించిన అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పేరూరు శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా హాలియా శివాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎస్ఐ సతీష్ రెడ్డిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా పేరూరు గ్రామంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, హాలియా శివాలయం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, చింతల చంద్రారెడ్డి, సీఐ ఆంజనే యులు రాజు వెంకటేశ్వర్లు వర్ర వెంకటరెడ్డి, తలసాని చంద్రశేఖర్ బందీలి పెద్ద సైదులు, పిల్లి తిరుపతయ్య, పాల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, యడవెల్లి రాంబాబు, శోభన్ బాబు, అరవిందు, పాపారావు, నరేందర్, నాగరాజు, శ్రీనివాస్, సుధాకర్, శ్రీహరి, వెంకటేశ్వరరాజు, లక్ష్మణ్ రావు, శ్రీమన్నారాయణ, శేఖర్ రాజు, నరసింహ, దుర్గారావు, శ్రీను, సైదాచారి, పుల్లయ్య, రమేష్, శివ, పూజారులు రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

*నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

మండలంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో జరుపుకున్నారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు వేకువజామున ఆలయాలను సందర్శించి అభిషేకాల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయస్వామి దేవాలయాల్లో రత్నవరం రామాపురం శ్రీరంగాపురం వల్లపురం సిరిపురం రామచంద్రాపురం బృందావనపురం తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి శివాలయము కోదండ రామస్వామి ఆలయాల్లో భక్తులు అభిషేకాల్లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. శివపార్వతుల కళ్యాణాన్ని



కనుల విందుగా తిలకించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగారం చేశారు. ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. వల్లపురం శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అభిషేకాలు మహా నైవేద్యము స్వామివారి ఊరేగింపు చేపట్టారు. కోదాడ ఎమ్మెల్యే నల మాద పద్మావతి రెడ్డి ఆలయాన్ని సందర్శించగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆమె ప్రత్యేక పూజలు అభిషేకాల్లో పాల్గొన్నారు. భగవంతుని కృపకు పాత్రులయ్యా రు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణాన్ని కనుల విందుగా తిలకించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరివెంకటరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పల్లపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రఘు మృతి

*..కోదాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు బుధవారం మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు వెళ్ళగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తీసుకువెళ్లాలని వైద్యుడు సూచించడంతో అంబులెన్స్ లో ఖమ్మం వెళుతు మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లుగా బంధువులు తెలిపారు. దీంతో రఘు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నియోజకవర్గం వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. రఘు జర్నలిస్టుగా అనతికాలంలోనే అంచలంచెలుగా ఎదుగుతూ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ సారథ్యంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నుండి ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, విద్యార్థుల మేదాశక్తిని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్ లు క్విజ్ పోటీలు, సమాజాన్ని జాగృతపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. జర్నలిస్టుల సంఘం నిధి ఏర్పాటు చేసి సంఘంలో ఎవరికైనా ఆపద కలిగిన, మరణించిన వారికి నగదు అందజేసే విధంగా మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. పూర్తిస్థాయిలో విజయవంతమై ఆపదలో ఉన్న జర్నలిస్టులకు సహాయం అందించారు. కరోనా సమయంలో, వరద ఉధృతి సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలబడ్డారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం హౌసింగ్ సొసైటీని సైతం ఏర్పాటు చేశారు. రఘు అంతిమయాత్రలో జర్నలిస్టులు భారీ స్థాయిలో పాల్గొని పాడే మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జోహార్ రఘు అనే నినాదాలతో ఘనంగా2సూర్యాపేట డి.ఎస్.పి రవి,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్



అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఎమ్మెస్ కళాశాల విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద రమేష్, టిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నయీం,రేస్ ఐ ఐ టి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, జర్నలిస్టు సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఉమా శంకరుని కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలి

### దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం
### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

*అనంతగిరి ఫిబ్రవరి 26 ప్రభాత వార్త:*

ఉపవాసాలు,జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివుడిని కొలిచే పర్వదినం మహా శివరాత్రి. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చనుపల్లి గ్రామ శివారులో గల బాల కోటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నీ ఆలయ అర్చకులు,కమిటి సభ్యులతో పాటు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ మర్యా దలతో సత్కరించి వేద ఆశీర్వచనాలు అందజే శారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యం త భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్ర దాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనా మస్మ రణతో మారుమోగుతాయని అన్నా రు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకా



లను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని ఆ మహాశివున్ని ప్రార్థించారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాలయల అభివృద్ధికి కట్టుబడిందని, సాంప్రదాయాలకు అద్దంపట్టేలా రాష్ట్రంలో ప్రతి పండుగను గొప్పగా నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు డేగ కొండయ్య బానోతు బాబు నాయక్,మందాడి రంగారెడ్డి,గుర్రం వెంకటరెడ్డి, ముసుకు మధుసూదన్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి,కంటూ వేణు, హాటియా నాయక్, అర్చకులు ప్రసాద్ శర్మ పాల్గొన్నారు

## శివోహం...... శివోహం.

*. కోదాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని



పట్టణంలోని శివాలయాలు బుధవారం శివనామ స్మరణతో మారు మ్రోగాయి కోదండ రామాలయంలో వేంచేసియున్న బోలా శంకర దేవాలయంలో పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలోనీ శివాలయంలో అదేవిధంగా వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ని శివాలయంలో తెల్లవారుజామున నుండి భక్తులు దర్శనానికై బారులు తీరారు వీరబ్రహ్మేం ద్రస్వామి దేవాలయంలోని శివాలయంలో భక్తులు స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించి తన్మయత్వం పొందారు మిగిలిన దేవాలయాలన్నింటిలో భక్తులు తెల్లవారుజామున నుండే ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు దేవాలయాలలోని కమిటీల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు పూజా కార్యక్రమాల అనంతరం పలు దేవాలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.




## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం



*నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాటు సిద్ధం చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రం పరిధిలో 48 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు 34 మంది మహిళలు 14 మంది నేడు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. బుధవారం పోలింగ్ సిబ్బంది పోలింగ్ మెటీరియల్తో కేంద్రానికి చేరుకున్నారు. నేడు జరిగే పోలింగ్కు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కుట్టు మిషన్ పంపిణీ

*నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మిరియాల రాంబాబు ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో బుధవారము మృతుడు భార్య త్రివేణికి 15 వేల రూపాయలు విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా కౌండిన్య అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వాలంటీరు గణేష్, పోలంపల్లి వీరబాబు కాసాని శ్రీనివాసరావు సోమ గాని రవి వెంకటేశ్వర్లు లింగయ్య శ్రీను గురు స్వామి పుల్లయ్య వెంకన్న నరసయ్య సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గంలో చోటు



*నడిగూడెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో మండల వాసులకు చోటు కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా చల్లా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బండారు సాంబశివ రావును నియమించారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు ఆదివారము నియామక పత్రాలను అందజేశారు. జిల్లాలో ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమకు ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తామన్నారు. అనంతరం శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నూనె నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆకుపాముల లో బుధవారం దేవాలయం లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగల సందర్భంగా దేవాలయాల లో అన్నదాన కార్యక్రమాల నిర్వహణ



అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆకుపాముల పిఏసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఆకుపాముల గ్రామ మాజీ సర్పంచ్ విలాస కవి రామరాజు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలో పాటు వేల్పుపల్లి, పల్లె పహాడ్, గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో బుధవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద బ్రాహ్మణులు వేద మంత్ర చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శివపార్వతుల పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేల్పుపల్లి గ్రామంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, గుడిపాటి విజయసింహారెడ్డి, గుడిపాటి అమరసింహారెడ్డి, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ,గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పరమశివుని చల్లని దీవెనలతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి

*ప్రభుత్వ విప్ ఆలేరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



పరమశివుని చల్లని దీవెనలతో నియోజకవర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకుని, బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం శ్రీ సోమేశ్వర ఆలయం, గొలనుకొండ, శంభు లింగేశ్వర స్వామి ఆలయాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలి పా రు. అనంతరం అయన మాట్లాడుతూ.ఆ మహా శివుని దీవెనలతో పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని మంచి పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు.బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గూడూరు నారాయణరెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, సోమేశ్వర ఆలయంలో కోటిలింగాలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం లో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజి ఎంపీపీ గందమాల అశోక్, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,గుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, సుంకరి విక్రమ్, బంద్రు జహంగీర్, కర్రే అజయ్, పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు

*మఠంపల్లి. ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో కొలువైన శివాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తరించారు మండలంలోని రఘునాథపాలెం చౌటపల్లి పెదవేడు యాతవాకిళ్ళ మఠంపల్లి శివాలయాలకు తెల్లవారుజామున 5 గంటల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు శివరాత్రి జాగారం చేసేందుకు వీలుగా ఆలయాలలో భక్తి విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



*మఠంపల్లి. ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి క ళ్యాణ ాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మ ట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ , బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగుతున్న శివాలయాలు

*మోటకొండూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



మండల కేంద్రంతోపాటు మండలంలో ని వివిధ గ్రామాలలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరిగాయి శైవక్షేత్రాలన్ని శివనామస్మరణలతో మారుమ్మ్రగాయి. లింగేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా బుధవారం స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ వేద పండితుల చే శ్రీరాములింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివ భక్తులు మహిళలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## చిలక సుధాకర్ రావుకి గౌరవ డాక్టరేట్

*:మోటకొండూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన పాస్టర్ . రెవ.చిలక సుధాకర్ రావు కి బుధవారం రోజు ఏసీఈ డయాసిస్ ఇంటర్నేషనల్ కొత్తపేట్ హైదరాబాద్ వారిచే హోలీ బైబిల్ కి సంబంధించిన డాక్టరేట్ ప్రధానం చేశారు బైబిల్ లోని వివిధ అంశాలపై బిషప్. డా. సుంచు ప్రకాష్ రావు పర్యవేక్షణలో ఈ పీ.హెచ్ .డీ పూర్తి చేయడం జరిగింది . ఆంగ్లికన్ క్లర్జీ ఎపిస్కోపల్ ఆఫ్ డైసిస్ వారు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవ.డాక్టర్ చిలక సుధాకర్ రావు కి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు ఇతర పాస్టర్లు శుభాకాంక్షలు తెలియజేశారు



## యాదగిరి గుట్ట వార్త



### ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

*రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాలి. రాజపేట మండలంలోని సింగారం, రాజాపేట, చల్లూరు, కురారం, బూర్గుపల్లి ఇతర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ఉదయం నుండి స్వామివారి దర్శనం అభిషేకం కోసం క్యూలు కట్టారు. శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రుద్రాభిషేకం పంచామృతాభిషేకాలు, వివిధ పూలతో అలంకరణ భజన భక్తి గీతాలు పల్లకి సేవ లింగోద్భావ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పర్వదిర ప్రత్యేకత వివరించారు.

### తాగుడుకు బానిసై వాహనాన్ని తగుల పెట్టుకున్న వ్యక్తి

*రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

రాజపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన వ్యక్తి బుధవారం తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ను రాజాపేట లోని పోలీస్ స్టేషన్ సమీపంలోని చౌరస్తాలో అందరూ చూస్తుండగానే తగలబెట్టుకున్నారు. తాగుడుకు బానిసై ఈ విధంగా ప్రవర్తించినట్లు పలువురు చెబుతున్నారు.

### చల్లూరు శివాలయం వద్ద పూర్ణాహుతి కార్యక్రమం

*రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ శ్రీ శ్రీ శివ శంకర పార్వతి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా విశేష కార్యక్రమాలు జరిగాయి ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం స్థాపిత దేవత లకు పూజలు, పవనము బలి ప్రధానము పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ పంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు. కురువతి శ్రీనివాస చార్య పంతులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

### మ్మెల్సీ పోలింగ్ కు సర్వం సిద్ధం

*రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాజపేటలో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పోలింగ్ ఆఫీసర్ ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. 46 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా అందులో 37 మంది పురుషులు కాగా 9మంది మహిళా టీచర్లు ఉన్నట్లు వివరించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పోలింగ్ కేంద్రం 100 మీటర్ల రేడియస్ లో 144 సెక్షన్ అమలు ఉంటుందని చెప్పారు.

### త్రిలింగేశ్వర దేవాలయానికి నాగపడిగ బహుకరణ

*గరిడేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని త్రిలింగేశ్వర దేవాలయానికి దాతలు నాగ పడిగ ను బుధవారం బహుకరించారు. పొనుగోడు గ్రామానికి చెందిన తుంగతుర్తి వెంకయ్య నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు తుంగతుర్తి రామలింగాచారి రాణి దంపతులు 20వేల విలువగల ఇత్తడి తో తయారుచేసిన బంగారు పూత నాగు పడిగెను ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో పొనుగోడు శివాలయం చైర్మన్ కుక్క డపు శ్రీనివాస్, జోగు అరవింద రెడ్డి, అలుగుబెల్లి దేవి రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా శివరాత్రి వేడుకలు





మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం నందు శివరాత్రి సందర్భంగా వేకువ జామునుండే వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవాలయంలోని శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పురోహితులు వారణాసి బుజ్జి రామయ్య శాస్త్రి , కిషోర్ శాస్త్రి లు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు, మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క గ్రామాల తాడువాయి వెంకటరాంపురం ఆకుపాముల మాధవరం రేపాల పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు జైపాల్ రెడ్డి, జానకి రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్,శెట్టిగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలు ఆందోళనలో రైతులు



మునగాల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎ్తండుతున్న పొలాలతో రైతులు ఆందోళన చెందుతున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని రేపాల, నరసింహుల గూడెం, సీతానగరం, జగన్నాధపురం, వెంకటరాంపురం, నేలమర్రి ,మాదారం తదితర గ్రామాల్లో ఏసంగి వరిపంట సేద్యం చేసిన రైతులు సాగునీళ్ల లేక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్లు బావులు నీరు అందడం లేదన్నారు. మండల పరిధిలోని రేపాల గ్రామంలో చిట్యాల నారాయణరెడ్డి అనేరైతు తనకున్న నాలుగు ఎకరాలు భూమిలో వరి సాగు చేయగా పొట్టకి వచ్చిన పంట నీరులేక ఎండిపోవడంతో రైతు కంట పెట్టారు. ఏం చేయాలో దిక్కుతోచక చేసేదేమీ లేక ఆరుగాలం కష్టపడిన తన పంట పొలం కళ్ళెదుటే నీళ్లులేక బిడుగా మారి ఎండిపోతుంటే పొలంలో పశువులను, గొర్రెలనుమేపే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాను ఒక ఎకరానికి 30,000 చొప్పున ఖర్చు చేసి పంట వేస్తే శ్రీరామ్ సాగర్ కాలువ నీళ్ల రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు రాక తన పొలం చేతి కి వచ్చి పొట్ట దశలో ఎండిపోయి తనకు తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తనకు పంట నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

చండూరు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్యశిభిరాలలో భాగంగా ఈ నెల 23న చండూరు మున్సిపాలిటీలో 400మందికి పైగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో 110మందిని హైద్రాబాద్‌కు చెందిన శంకర కంటి ఆసుపత్రికి కంటి ఆపరేషన్‌లకు పంపించారు. వారు ఆపరేషన్ అనంతరం చండూరుకు చేరుకుని మాట్లాడుతూ ఆసుపత్రివారు తమను బాగా చూసుకున్నారని, ఒక్కరూపాయి ఖర్చులేకుండా చండూరు నుండి హైద్రాబాద్‌కు తీసుకెళ్లి శంకర కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించ డంమే కాకుండా భోజన వసతి కల్పించి, మందులు, కళ్లజోళ్లు ఇచ్చి పంపించా రని సంతోషం వ్యక్తం చేశారు. సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఋణ పడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని వచ్చినవారికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బూతరాజు దశరథలు పండ్లు, జ్యూస్‌లను అందించారు. నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు వైద్యశిభిరాలను నిర్వహి స్తుం దని, త్వరలోనే చండూరు మరొక కంటి వైద్య శిభిరం ఉంటుందని తెలిపారు.

## శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం

మర్రిగూడ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఇందుర్తి గ్రామంలో గల శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలను ధరింపజేసి వేద మంత్రోచ్ఛరణల మద్య కళ్యాణ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ దంపతులతోపాటు కుంభం సురేందర్‌రెడ్డి, ఊరుపక్క నగేష్ దంపతులు, అర్చకులు వెంకటాచారి, వెంకట్‌రెడ్డి, నాగబండి నరసింహ, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 28న టియుడబ్ల్యూజె 143 సమావేశం

మునుగోడు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఈ నెల 28 శుక్రవారం ఉదయం 9:45నిముషాలకు మునుగోడు నియోజకవర్గ స్థాయి టియుడబ్ల్యూజె 143 సమావేశం గట్టుప్పల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగిందని టియుడబ్ల్యూజె 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు పి. లక్ష్మికాంత్ తెలిపారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని, అలాగే నియోజకవర్గ స్థాయి కమిటీని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రస్తుతం ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు తప్పనిసరిగా సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం, గుర్తింపు కార్డుల అంశానికి సంబందించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ,గతంలో సభ్యత్వం కోసం నగదు చెల్లించినవారు తమ ఫోటోలను తీసుకొని రావాలన్నారు. నాంపల్లి, మర్రిగూడెం, చండూరు, మునుగోడు, గట్టుప్పల్ మండలాలకు చెందిన జర్నలిస్టులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. టియుడబ్ల్యూజె 143 జిల్లా అగ్రనేతలు సమావేశానికి హాజరుకాన్నునట్లు ఆయన వెల్లడించారు.

## పురాతన శివాలయాన్ని పరిశీలించిన లింగమూర్తి

చండూరు రూరల్26ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని చామలపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మద్యయుగంనాటి ప్రాచీన శివాలయాన్ని గ్రామస్తులు పునర్మిణం కోసం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రముఖ చరిత్రకారులు ఎస్. లింగమూర్తి బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించి అక్కడి చారిత్రక ఆధారాలను పరిశీలించారు. 9వ శతాబ్దం ప్రారంభంలో కట్టబడిన ఈ శివాలయం మత ఘర్షణల కారణంగా గర్భగుడిలోని విగ్రహాలను, పై కప్పును తీసివేసారని, కళ్యాణ చాళుక్య రాజు రెండో తైలవుని కాలంలో కట్టబడిన ఈ శివాలయం నాశనం చేయబడి వెయ్యి సంవత్సరాలకు పైగా అయినదని అక్కడ లభించే చారిత్రాత్మక ఆధారాల పరిశీలనలో భాగంగా వాయులింగం, దేవాలయంలో బాణలింగ, ఇంకా వీరగల్లు బొమ్మలను పరిశీలించారు. వీరశైవం, వీర వైష్ణవం మద్య వైశామ్యాల వల్ల ఈ దేవాలయం నాశనం కావించబడిందని ,దానిని ఈ 21వ శతాబ్దంలో మళ్లీ గ్రామస్తులు పున:నిర్మాణం చేయాలనుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. దేశవ్యాప్తంగా శైవాలయాలు ఎక్కువగా ఉన్నాయని ,మరీ ముఖ్యంగా తెలంగాణలో మన నల్లగొండ జిల్లాలో శివాలయాలు లేని గ్రామం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న డా.వేణుధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

చింతకుంట్లలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని టిపిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి బుధవారం సందర్శించి స్వామివారిని దర్శించుకొన్నారు. మంత్రోచ్ఛరణల మద్య సకుంటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమశివుని కరుణా కటాక్షాలు ఉమ్మడి చింతకుంట్ల గ్రామ ప్రజలతోపాటు, మల్లేపల్లి మండలం, దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉంటూ ,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## నేడే ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

మర్రిగూడ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

నేడు ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. మర్రిగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 పోలింగ్ బూత్‌లో మండల స్థాయిలో 67మంది ఉపాద్యాయ ఓటర్లు తమ ఓటును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలలో ఆయా సంఘాల నాయకులు పోటీలలో పాల్గొననున్నారు. ఎన్నికల అధికారి మర్రిగూడ తహసీల్దార్ బి. శ్రీనివాసులు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించకోవాలని కోరారు.

## డాన్‌బోస్కో కళాశాలలో ఫేర్‌వెల్‌డే సంబరాలు



చండూరు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో కళాశాలలో 2024-25 ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ ఫేర్‌వెల్‌డే సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడి విద్య విద్యార్థులయొక్క విద్యాజీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో అనేక ఆటుపోట్లు, మానసిక అవరోధాలు ఒత్తిళ్ల ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులు జరగబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అలాగే విద్యాసంవత్సరంలో అన్ని అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇడికుడ గ్రామానికి చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి సిరిప్రగడ రేవంత్ ఎంపిసికి ఈ సంవత్సరం డాన్‌బోస్కో ఉత్తమ విద్యార్థి అవార్డు అందించినట్లు తెలిపారు. ఈ అవార్డుకుగాను 2 వేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం ఫాధర్ జోసెఫ్ పాండిచ్చేరి చేతులమీదుగా అందజేశారు. ఫేర్‌వెల్‌డే సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలోకళాశాలయాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



చండూరు రూరల్,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని కొండాపురం గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాద్యాయులుగా స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు అధికారులుగా ,ప్రజా ప్రతినిధులుగా, ఉపాద్యాయులుగా తమ పాత్రలను పోషించారు. జిల్లా కలెక్టర్‌గా జి. లక్ష్మిప్రసన్న(7వ తరగతి), జిల్లా విద్యాధికారిగా ఎస్ అంకిత(7వ తరగతి), మండల విద్యాధికారిగా ఎస్ తేజశ్రీ(6వ తరగతి), ఎమ్మార్వోగా ఎం. భార్గవి(6వ తరగతి), హెచ్‌ఎంగా జి. మునుశ్రీ(6వ తరగతి), పిఈటిగా జి. చరణ్‌తేజ్, ఎస్‌జిటి ఉపాద్యాయులగా ఓ. అరవింద్, ఐ. లిఖిత, ఎ. పల్లవి, బి. భాను, ఎస్. వరుణ్ తేజ్, డి. శివతేజ్, ఎం. కార్తికేయచారి, జి. సిరి, బి. అనుశ్రీ, ఎస్. ప్రణీత్, ఎస్. మోక్ష ఉపాద్యాయులగా వ్యవహరించి ఆయా తరగతుల్లో వివిద పాఠ్యాంశాలపై బోధించారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా మారి స్వీయ నిజ జీవితంలో ఉపాద్యాయుల పాత్ర పోషించి బోధనలోబోధన అంశాలు తరగతి పర్యవేక్షణ, పాఠశాల నిర్వహణ ఒక రోజు అనుభవం జీవితంలో మర్చిపోలేనిదిగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ స్వపరిపాలన దినోత్సవంను ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాద్యాయులు భూతం ముత్యాలు, పాఠశాల ఉపాద్యాయ బృందం ఏ. భద్రయ్య, వి. భగవంత్‌రెడ్డి, జె. పావని, డి. అరుణ, పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. నిర్మల పర్యవేక్షణలో నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల ఆధరాభిమానాన్ని చూరగొన్నారు.

## శివాలయంలో భక్తుల అభిషేకాలు

చండూరు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం చండూరు మున్సిపాలిటీలో గల భవాని శంకర దేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివలింగానికి అభిషేకాలు చేస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాత్రి శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, వడ్డేపల్లి సుబ్బయ్య, వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, సోమ శ్రీనివాస్, నవీన్, తందారి రవి, నాగరాజు, ఆలయ పూజారి మన్న తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన రామలింగేశ్వర స్వామి దేవాలయం

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26**

నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అష్టాదశ శక్తి పీఠాల పంచారామాల ద్వాదశ జ్యోతిర్లింగాల నిలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దైద రవీందర్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామలింగేశ్వర స్వామి ఆలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమ వుని.. కరుణ కటాక్ష వీక్షణాలు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలపై దీవెనలు ఉండాలని మరియు ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగి ఉండాలని ఆ పరమేశ్వరుని కోరారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి భక్త భక్తులు వేకువజామున మేల్కొని మంగళ స్నానాలు ఆచరించి దేవాలయం చేరుకొని ప్రత్యేక పూజలు .కుంకుమార్చన పుష్పార్చన. పాలాభిషేకాలు. పేరుగాభిషేకాలు. పంచామృతాభిషేకం నిర్వహించడంతో పాటు బిల్వ. మారేడు దళాలతో పరమశివుని పూజించారు ఈ సందర్భంగా మండలంలోని



ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి అనంతరం ఎనిమిది గంటలకు పద్మశాలి సంఘం వారిచే తలపాగా సమర్పణ 8:45 కు శ్రీ శివగామి సహిత నటరాజస్వామి విశేష పూజ మరియు ఈశ్వరునికి నందీశ్వరునికి విశేష అభిషేకములు విశేషాలు ఉపాచార పూజలు జరుగును రాత్రి శివపార్వతులకు కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ జిగురు లక్ష్మీనరసింహమూర్తి ఆలయ అర్చకులు జిగురు శివ నారాయణ శర్మ జిగురు లక్ష్మీ నారాయణ శ ర్మఆలయ పురోహితులు జిగురు లక్ష్మీ న ర సిం హ మూర్తి మాట్లాడుతూ ఈరోజు శివుని దర్శించుకుని శివనామ స్వర్ణ చేసినచో మానసిక శరీరక బాధలు తొలుగును రోగ నివారణ దోష నివారణ కాలసర్ప దోష నివారణ విద్య ఆటంకాలు తొలుగును విద్యార్థులకు విద్య వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధి సంతాన సమస్యలు ఎలాంటి ఏ విధమైన అనారోగ్యం ఉన్న అవి సమస్య పోవును కార్యక్రమానికి సంబం ధించి అన్ని రకాల ఏర్పాట్లను భక్తుల దర్శనార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దైద రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ ధర్మకర్తలు కందాల ప్రవీణ రత్నారెడ్డి. చెన్న చంద్రశేఖర్ నేత( రవిచంద్ర) కొండ వెంకన్న గౌడ్. బొప్పని యాదగిరి తదితరులు పాల్గొన్నారు




## శివాలయంలో మజ్జిగ పంపిణీ చేసిన వాసవి క్లబ్ అధ్యక్షులు రాజు

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26*



వాసవి కపుల్స్ క్లబ్ మరియు వాసవి క్లబ్ నకిరేకల్ వారి సంయుక్త కార్యక్రమం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్థానిక నకిరేకల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం సుమారు 800 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు శోభారాణి, ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ ,ప్రధాన కార్యదర్శి శ్రీకాకుళ వెంకన్న, కోశాధికారి బ్రహ్మదేవర వేణు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, వాసవి జోన్ చైర్మన్ గుండా నరేందర్ కరుణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి రవి, కోశాధికారి మనోజ్ కుమార్ సభ్యులు బచ్చు శ్రీనివాస్, శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ విజన్ స్కూల్లో ఘనంగా నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 26*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల న్యూ విజన్ పాఠశాలలో స్వ పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ బి .అశోక్ కుమార్ తెలియజేస్తూ మీరు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఇలాంటి మంచి ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని కేవలం ఉద్యోగమే కాదు సంఘ సేవ కూడా చేయడం అలవర్చుకోవాలని. క్రమశిక్షణతో ఉన్నతంగా బతకాలని మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను కూడా మంచిగా చూసుకోవాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో పి. కీర్తన ముఖ్య మంత్రిగా ఎస్ . శ్రావణి నకిరేకల్ ఎమ్మెల్యేగా పి. వైష్ణవి ప్రధాన మంత్రిగా ఎన్. జాహ్నవి గవర్నర్ గా. ఎం. పూజిత డిఇఓగా . టి స్నిగ్ధ .ఎం .ఈ. ఓ గా జి . హారిక. మాజీ ఎమ్మెల్యేగా. కే .మహేశ్వరి పాఠశాల ప్రిన్సిపాల్ గా సిహెచ్ దీపిక కుమారి పి. అనూష. ఎం. వర్షిని పాఠశాల



డైరెక్టర్లుగా ఎం. అంజ నా సౌమ్య ప్రెసిడెంట్ గా వివిధ రకాలైన పాత్రలు పోషించారని యాజమాన్యం తెలియజేశారు అలాగే ఎం . జీవన జిల్లా కలెక్టర్ గా డి. హాసిని డిప్యూటీ సీఎం గా వై . అక్షయ మాజీ సీఎం గా అనేక రకాలైన అధికారులుగా మరియు ప్రజాప్రతినిధులుగా వ్యవహరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయులుగా ఆలరించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మరియు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు

## మంచినీటి సరఫరాకు ఆటంకం రాకుండా చూడాలి.. జెడ్పి సీఈవో

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26*




రానున్న వేసవికాలం నీ దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి మండలాధికారులకు సూచించారు.నార్కెట్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు తమ సూచనలు చేశారు.మండలంలో ఎక్కడ కూడా మంచినీటి సరఫరాలో ఆటంకం రాకుండా రాకుండా చూడడంతో పాటు నర్సరీలలో మొక్కలను కూడా సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.అదేవిధంగా ఉపాధి హామీ కూలీల పనితీరుపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు.మండలంలో ఇంటి పన్నుల వసూళ్ళు ఏ విధంగా కొనసాగుతున్నాయి అనేది సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి ఉమేష్, విద్యుత్ శాఖ ఏ ఈ,అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, లైనమెన్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నత శిఖరాలు చేరాలి

*నార్కట్ పల్లి ప్రభాతవార్త, ఫిబ్రవరి 26*




విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మండల విద్యాధికారి నర్సింహా అన్నారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాన్ టాలెంట్ టెస్ట్ 2025 లో మంచి మార్కులు సంపాదించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు,హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంస్థ (స్వాన్) ఆధ్వర్యంలో మంగళ వారం నార్కెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వాన్ టాలెంట్ టెస్ట్ 2025 బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ నూనె సుదర్శన్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు.సాంస్క ృతిక సభ్యురాలు వేముల పుష్ప మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి నరసింహ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య,మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,జేరిపోతుల భారత్, స్వాన్ కమిటీ సభ్యులు దామెర ఉదయ్,గూడూరు అంజిరెడ్డి,మామిడి సుధాకర్ రెడ్డి,కొమ్ము గిరి,పులిజాల నరసింగరావు, పోలగోని నాగరాజు,గడ్డం నాగరాజు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26** మండలంలోని ఏపి లింగోటం గ్రామంలో యాదవ్ కులస్థుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి గుడిని నూతనంగా నిర్మిస్తుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పశుపతి (మాజీ చెర్వుగట్టు ఆలయ ధర్మకర్త) తన వంతు కానుకగా 25 వేల రూపాయలను యాదవ్ సంఘం కులస్థులకు విరాళంగా అందజేసి అమ్మవారి పట్ల తన భక్తిని చాటుకున్నారు. ఆయన దాతృత్వానికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరివి శివరాం, తండ సైదులు, యాదవ్ సంఘం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ్ గౌడ్ దంపతులు బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాతి కిరణ్, అంతటి అంజయ్య, అంశాల శ్రవణ్ కుమార్, నాతి రాజు, గోలి నరేష్, బొంతల సాయిరెడ్డి, కొంపల్లి అబ్బి, పబ్బు శంకర్, జినుకల వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ ను సన్మానించిన పలు పార్టీల నేతలు

**చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** వినియోగదారుడు మూడున్నర తులాల బంగారాన్ని క్షౌరశాలలో పోగొట్టుకోగా చిట్యాల క్షౌరశాల యజమాని చకీలమ్మెట్ల అశోక్ దానిని తిరిగి ఇచ్చినందుకు అతని యొక్క నిజాయితీని అభినందిస్తూ పలు రాజకీయ పార్టీల నేతలు అతనికి శాలువా కప్పి అభినందించారు. అశోక్ ను అభినందించిన వారిలో నూనె వెంకట్ స్వామి, జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాస్, గ్యారా మారయ్య, మెండే మల్లేష్, జిట్ట శ్రీకాంత్, పాల మహేష్, పాల రమేష్ తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాటి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 26**
బుధవారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాల బావి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి సందర్శించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాటులను పర్యవేక్షించి పోలింగ్ కు నియమించిన సిబ్బందితో మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని , ఈ నెల 27 న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని, నల్గొండ జిల్లాతో పాటు తక్కిన 11 జిల్లాల ఎన్నికల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలలో 752 మంది సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నామని, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్, సెక్టోరల్ ఆఫీసర్ చొప్పున నియమించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో కూడిన బృందాలను పోలింగ్ కేంద్రాల్లో నియమించినట్లు ఆమె వెల్లడించారు. సిబ్బంది అందరికీ రెండు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని ,పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక





సదుపాయాలను కల్పించామని, వీటితోపాటు ,ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స, మందులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రాధాన్యత ఓటు పై అవగాహన కల్పించామని తెలిపారు. ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూయించి ఓటు వేయవచ్చని చెప్పారు. ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది పోటీలో ఉన్నారని చెప్పారు .నల్గొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆమె వివరించారు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా ,అందులో 5 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, ఈ కేంద్రాల పై మరింత దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. 13 రూటులను ఏర్పాటు చేయడం జరిగిందని ,ముఖ్యమైన పోలింగ్ లొకేషన్లో స్ట్రైకింగ్ ఫోర్స్ తో పాటు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు పెట్టడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యేలా ఏర్పాటు చేశామన్నారు. రూట్ మొబైల్ ఆర్మ్డ్ పార్టీలను నియమించామని, ఇతర జిల్లాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని, అలాగే ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద సెంట్రల్ పోలీస్ ఫోర్స్ తో పాటు, ఏఆర్ పోలీసులను ఏర్పాటు చేశామని, మొత్తం 618 మంది పోలీసుల సేవలను ఎమ్మెల్సీ ఎన్నికలలో వినియోగించుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ అదనపు కలెక్టర్ , వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం,

### గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ నీ సస్పెండ్. చేసిన జిల్లా కలెక్టర్

**గుర్రంపోడు( నల్గొండ) ప్రభాతవార్త ఫిబ్రవరి 26**
విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను జారీ చేశారు. గుర్రంపోడ్ తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరవలసి ఉండగా, కిరణ్ కుమార్ విధులలో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తదుపరి మరోసారి ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్ధిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో పాటు, జిల్లా యంత్రాంగం



ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఫిబ్రవరి 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపొడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# హరహర మహాదేవ శంభో శివశంకశివనామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఓం నమఃశివాయ.. హరహర మహాదేవ.. శంభో శివశంకర.. అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సర్వ శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి గ్రామాల్లోని ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి వేకువజాము నుంచి లింగోద్భవ కాలం వరకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని దీపారాధనలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు మొక్కులు తీర్చుకొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జాగరణ దీక్షలో భాగంగా సంకీర్తనలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో శ్రీసీతారామాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి బోగ మహేష్ పంతులు తెల్లవారుజాము నుంచి మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూలు, పండ్లు, పాలు, తేనే, పెరుగు, చక్కెర తదితర ద్రవ్యాలతో అభిషేకం చేశారు. కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అర్ధరాత్రి వేళ లింగోద్భవ పూజల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే బుధవారం రాత్రి నుంచి నిద్రపోకుండా భక్తి శ్రద్ధలతో గురువారం ఉదయం వరకు ఉపవాస దీక్ష(జాగరణ) చేస్తారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రధాన ఆలయం నుంచి డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను గ్రామశివారులోని గుట్టపైకి తీసుకెళ్లారు. ఈ ఘట్టం శివరాత్రి ఉత్సవానికి అదనపు వైభవాన్ని కలిగిస్తుంది.



## నల్లగొండ వార్త



# ఛాయా సోమేశ్వరుని దర్శించుకున్న స్మిత సబర్వాల్ ప్రియాంక వర్గీస్ ఇలా త్రిపాటి

*నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 26*



మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంక వర్గీస్ ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లు బుధవారం నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న పానుగల్ ఛాయ సోమేశ్వరాలయానికి వచ్చి ఛాయా సోమేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి స్వాగతం పలికారు .పూజల అనంతరం ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే తనయుడు వేముల విపుల్ జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు విపుల్ (సన్ని) జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఆపార్టీ, యువజన నాయకులు కట్ చేసి పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విపుల్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల జీవించాలని భగవంతుని ఆశీస్సులతో మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహ గౌడ్, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు చిర్రగోని శ్రీశైలం, గోలి శంకరయ్య, గోలి మహేష్, ముదుపు యాదిరెడ్డి, చెరుకు శ్రీకాంత్, గోలి నరేష్, అరూరి శివకుమార్, ఉమ్మెంతల శివప్రసాద్, చీమల సతీశ్, గోలి అరవింద్, దేవిరెడ్డి అనిల్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ నీటితో వరి పంటకు జీవం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వరి పంట ఎండిపోతుండటంతో ఓ రైతు ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన రైతు మెట్టు ప్రవీణ్ కుమార్ తమ వ్యవసాయ భూమిలో వరి పంట సాగు చేశారు. పంట చివరి దశకు చేరుకోవడం, అదే సమయంలో ఎండలు తీవ్రం అవుతుండటం వల్ల భూగర్భజలాలు తగ్గడంతో బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో చేసేదేమీ లేక ట్యాంకర్ సహాయంతో పంటకు నీరందిస్తూ కాపాడుకుంటున్నాడు. అయినా ఎండ వేడిమికి నీటి పదును ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందడి

## భక్తిశ్రద్ధలతో పూజలు కిక్కిరిసిన దేవాలయం

వేములపల్లి, ఫి్రబవరి 26 ప్రభాతవార్త







:మహాశివరాత్రి వేడుకలు వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాసాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. క్రీడాకారులకు, సందర్శకులకు మిర్యాల బిక్షమయ్య గోపమ్మ, మిర్యాల వెంకన్న పద్మావతి వారి ఆధ్వర్యంలో శివరాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ సౌకర్యం కల్పించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామస్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు, ముగ్గుల పోటీలను దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు గత ఏడాది కంటే ఎక్కువగా మహా శివరాత్రి ఉత్సవాలలో ఆనందంగా గడిపారు. స్వామివారి విగ్రహాల ఊరేగింపు, గ్రామ యువత శివ నామస్మరణతో కన్నుల పండువగా నిర్వహించారు. శివరాత్రి పురస్కరించుకొని దాదాపు 10,000మంది సందర్శకులు స్వామివారిని దర్శించుకున్నారు. అనతరం గుడివాడ బృందం చే భక్త నాటక ప్రదర్శన, కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వ హించారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశాంాఁ. దేవాలయం భక్తులతో కిటకిటలా డింది. శివరాత్రి పండుగకు భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేయడమే కాకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పురాతనమైన చరిత్ర కలిగిన దేవాలయం దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఐఎన్టియుసి కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ సలహాదారు వల్లంపట్ల ప్రవీణ్, మండల నాయకుడు సందీప్ నాయుడు, కాంగ్రెసు పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజ్య లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు కోలమల్లయ్య, లోడంగి. సైదులు, ఉప సర్పంచ్ కోల సైదులు, లింగారెడ్డి, మెరుగు జానీ, పిల్లల కృష్ణయ్య, పటేల్ వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, వై. ప్రేమ్ సాగర్, కరుణాకర్, అలయ కమిటీ సభ్యులు, పూజారి రెంటాల మణిశర్మ, గ్రామస్తులు, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు గట్టి బందోబస్తు

### పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు 144 సెక్షన్

### అమలుఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

నేడు జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపినారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి, మార్గం లో అన్ని స్థితిగతులు పరిశీలించాలి, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలి అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలి అన్నారు, పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దు అని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దు అన్నారు. నేడు జరుగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ పోలింగ్ జరుగుతుంది. దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపినారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. 7 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలి అని ఎస్పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, బయట ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు. 163 బి ఎన్ ఎస్ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నది, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయి అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు.

# శివోహం...శివోహం

### జనసంద్రమైనసోమప్ప దేవాలయం

### పోటెత్తిన శైవక్షేత్రాలు

### కోదాడఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజలు

నేరేడుచర్లఫి్రబవరి26,ప్రభాతవార్త:





మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేరేడుచర్ల పట్టణముతో పాటు మండలంలోని శివాలయాలు హరహర శంభోశంకర నినాదాలతో మార్మోగాయి. మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తి జన సంద్రమయ్యాయి. కోదాడ ఎమ్మెల్యే నలమద ఉత్తమ్పద్మావతి మండలంలోని సోమప్ప దేవాలయంలోని బృగుమాలిక సోమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ కళ్యాణి దంపతులు ఎమ్మెల్యే పద్మావతికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి వేకువజామున సుప్ర ్భాతము, అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము లు నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు సోమప్పకు తరలిరావడంతో తెల్లవారుజాము నుంచే దైవదర్శనార్థం భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. పలువురు భక్తులు ఆలయ సమీపంలోని మూసీ నది లో పుణ్యస్నానమాచరించి ఆలయంలోని భృగుమాలిక సోమేశ్వరుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ , దేవాదాయ శాఖ ఈవో మృత్యుంజయ శాస్త్రి, వైస్ చైర్మన్ లోడింగి లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు, మాలోత్ బాలమణి, పగిడిమర్రి సోములు ల నేతృత్వంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక షామియానాలు, భక్తుల దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేశారు, పెంచికల్దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పారిశుద్ధ పనులకోసం 30 మంది సిబ్బందిని నియమించారు. సోమప్ప ఆలయకమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు భక్తులకు మంచినీటి సరఫరా ఏర్పాట్లు చేశారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్నాయక్ ఆధ్వర్యంలో 30మంది పోలీస్సిబ్బంది ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, నేరేడుచర్ల మార్కెట్కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, తాళ్ల సురేష్రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాజీజెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతి లా ల్, బూర్గులతండా మాజీసర్పంచ్ రోజా నాగునాయక్, కాంగ్రెస్పార్టీ నాయకులు పాల్వాయి క ృష్ణమూర్తి, రహీం, కృష్ణారా వు, రణపంగ నాగయ్య, పాండు నాయక్, గంట సైద ాలు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్య క్షుడు అరిబండి సురేష్బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్చైర్మన్ చందమల్ల జయబాబు, పట్టణ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి చిత్తలూరు పెద్దసైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీసర్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఇనుపల పిచ్చిరెడ్డి, చిట్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నేరేడుచర్లలో....

నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, బిందె తీర్థ, ఊరేగింపు, గణపతిపూజ, పుణ్యాహవాచనము ,మండపారాధన రుద్రయాగము, సాయంత్రం భక్తి పాటల ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలను నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి సరఫరా చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పలు శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి

## -ఎమ్మెల్యే బిఎల్అర్ దంపతులు ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*





శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల్లో మార్మోగాయి. ఈ సందర్భంగా పలు శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామిలు కొలువైన పలు శివాలయాలలోవేకువజాముననే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వాంగ సుందరంగా, అకర్షణీయంగా, శోబాయమానంతోభక్తుశ్రద్దలు ఉట్టిపడేలా రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన శివాలయాల్లో అధ్యాత్మిక శోభ విలసిల్లింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు:మాఘ మాస చతుర్థి తిదిన జరుపుకునే మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)-మాధవిలు సమేతంగా వేములపల్లి మండలకేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ శంభులింగేశ్వరస్వామి వారి దేవాలయాలన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పార్వతి పరమేశ్వర అలయం, ఉమామహేశ్వర దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగామిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో గల రామలింగేశ్వరస్వామి అలయం, అడవిదేవులపల్లి మండలంలో గల శ్రీ పంచాయతన పార్వతిసమేత దేవస్థానంలో, వాడపల్లిలోని అగస్తేశ్వరస్వామి అలయం, దామరచర్ల మండలకేంద్రంలో గల శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయనకు అలయ కమిటి సభ్యులు నిర్వాహకులు అలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిపూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వేద పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య వేద అశీర్వచనాలు అందజేశారు. అదే విధంగామెయిన్ బజార్లోని శ్రీ భ్రమరాంబమల్లిఖార్జున స్వామి అలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-మాధవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అలయ కమిటి అధ్యక్షులు బండారు కుశలయ్య ఎమ్మెల్యేని శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరంపెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా అలయ కమిటి సభ్యులు షామియానాలు బారి కేడ్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ సైల్కాబ్నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, దేశిడి శేఖర్రెడ్డి, ధైద సంజీవరెడ్డి, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యేతిప్పన విజయసింహారెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మైసమ్మకుంటతండాలో ప్రత్యేక పూజలు:మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ మండలం వాటర్ట్యాంక్తండా గ్రామపంచాయతీ పరిధిలోని మైసమ్మకుంటతండాలో కాంగ్రెస్ యువ నాయకులు ధనావత్ భాస్కర్నాయక్ అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పృధ్వీ లింగేశ్వరస్వామి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం షామియానాలు బారీ కేడ్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజారులతో అగ్ని హోమాలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పులిహోర,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# హరిహర నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

*త్రిపురారం.ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ని శివాలయాలు ఆధ్యాత్మిక శోభన సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాల ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా శోభాయ మానంగా అలంకరించారు. పండుగ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి, ఆలయంతో పాటు నీలాయిగూడెం, బొర్రాయిపాలెం, కామారెడ్డి గూడెం పెద్దదేవులపల్లి శివాలయాలతో పాటు బాబా సాయి పేట లోని శ్రీమువ్వా వేణుగోపాలస్వామి హనుమాన్ శివాలయంలను భక్తులు వేకువజామునే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# నేటి పోలింగ్ కు సర్వం సిద్ధం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల 186 లో 77 మంది ఓటర్లకు నిర్వహించనున్న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4:00 వరకు జరుగుతుందని, ఓటర్లందరూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గుర్తింపు కార్డులతో హాజరై నిర్ణి త సమయంలో ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని రూట్ ఆఫీసర్, నిడమనూరు తహశీ ల్దార్ జంగాల కృష్ణయ్య, త్రిపురారం తహశీ ల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. పోలింగ్ కేంద్ర పరిసరాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ప్రశాంత ఎన్నిక నిర్వహణకు అందరూ సహకరించాలని ఎస్ఐ. వై.ప్రసాద్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది బుధవారం ఆయ పోలింగ్ కేంద్రాని సామాగ్రి తో సహా చేరుకోవడంతో వారికి అవసరమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బందితోపాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుండెబోయి న సైదులు యాదవ్ తదితరులున్నారు.

# రాజపేట, మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల అధ్యక్షులుగా మణెమ్మ ఎన్ని

*రాజాపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

రాజాపేట మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షులుగా సోమవారం గ్రామానికి చెందిన పర్స మణెమ్మను ఎన్నుకున్నారు. బుధవారం వివరాలు తెలిపారు. జిల్లా కార్యదర్శి జెన్న రజిత సమక్షంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా పర్స మన్నెమ్మ, ఉపాధ్యక్షులుగా కాసుల అశోక్, ఎమ్మ ఉమా, ప్రధాన కార్యదర్శిగా జంగిటి మధులత, కోశాధికారిగా తమ్ముడి కనకలక్ష్మి, ఎల్మా రామచంద్రం, సహాయ కార్యదర్శిగా తుంగ పరమేష్ పిడిశెట్టి సత్యనారాయణ, బొద్దుల సునీతలు ఎన్నికైనట్లు తెలిపారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల దంపతులు

*రాజపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు వైరాగ్యం చంద్రశేఖర్ పంతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అష్టోత్తర, అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం బీర్ల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# 28న మిర్యాలగూడకు సినిమా హీరో సుమన్ రాక

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



ఈనెల 28న సినిమా హీరో సుమన్ మిర్యాలగూడకు రానున్నట్లు చోటకం ఇండియా చీఫ్ బూడిద సైదుల ుబుదవారం తెలిపారు. మిర్యా లగూడ పట్టణంలోని మిల్లర్స్ అసోసి యేషన్లో కరాటేలో బెల్ట్లను విద్యార్థులకుహీరో సుమాన్, వి ర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్అర్)లు అంద జేయనున్నారని పేర్కొన్నారు. సుమారు 500 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తారని తెలి పారు. ఈ సమావేశంలో చీఫ్ అర్గనైజర్ బనావత్ రామకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వుల కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త.*

తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం లోని వివిధ దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంట్లో భాగంగా తిరుమలగిరి మండలంలోని జలాల్పురం గుండెపురి తిరుమలగిరి పాత గ్రామం మరియు గణేష్ ఆలయంలో ప్రజలు పాతకాలం నుండి తల స్థానాలు చేసి మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహాశివ రాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు ఉండి సాయంత్రం సూర్యోదయం అనంతరం ఉపవాసం ముగించుకుని మహా శివునికి ప్రత్యేక పూజలు చేసి ఆలయాలలో చండీ హోమం ఇతర కార్యక్రమం చేశారు దీంట్లో భాగంగా గణేశుని గుడి వద్ద శివపార్వతులకు కిరణ్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు భక్తుల తాకిడితో ఆలయాలు ఓం నమశివాయ ఓం నమశివాయ అంటూ శివనామస్మరణముతో మారుమోగాయి కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాలపు చంద్రశేఖర్ చిట్టిబాబు అశోకు సోమనాగే దంపతులు రాపాక సోమేష్ సంకపల్లి నరసింహారెడ్డి రఘునందన్ రెడ్డి గుండ శ్రీనివాస్ దంపతులు తాడిశెట్టి రమేష్ దంపతులు గుండ ఈశ్వరయ్య దంపతులు ఉడుత శివకుమార్ కామిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నేటి పోలింగ్ కు సర్వం సిద్ధం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రం 186 లో 77 మంది ఓటర్లకు నిర్వహించనున్న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4:00 వరకు జరుగుతుందని, ఓటర్లందరూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గుర్తింపు కార్డులతో హాజరై నిర్ణి త సమయంలో ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని రూట్ ఆఫీసర్, నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, త్రిపురారం తహశీ ల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. పోలింగ్ కేంద్ర పరిసరాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ప్రశాంత ఎన్నిక నిర్వహణకు అందరూ సహకరించాలని ఎస్ఐ. వై.ప్రసాద్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది బుధవారం ఆయ పోలింగ్ కేంద్రాని సామాగ్రి తో సహా చేరుకోవడంతో వారికి అవసరమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బందితోపాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుండెబోయి న సైదులు యాదవ్ తదితరులున్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:** గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి. ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో '1' నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరింటెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

**ఓం నమః శివాయ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది**

**విస్తృత ఏర్పాటు చేసిన అధికారులు, ఆలయ కమిటీ**

**భక్తుల కోసం ప్రత్యేక బస్సులు**

**వైరా,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శివాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ముస్తాబు చేశారు. స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున భక్తులు పోటెత్తారు. బుధవారం అంకురార్పణ ధ్వజరోహణ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహించారు. లింగోర్భవ సమయంలో శ్రీరామలింగేశ్వరస్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం సామూహిక అభిషేకాలు నిర్వహించిన తర్వాత భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైరా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం , ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వం రాహుల్‌గాంధి పేరిట పూజలు**

**జాతరలో చిన్ననాటి మిత్రులతో కలిసి మిఠాయిలు**

**కొనుక్కొని సందడి**

**మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు**



**వైరా,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు అనానరు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దేశప్రతిపక్ష నేత రాహుల్‌గాంధి తండ్రి రాజీవ్‌గాంధి కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షిం చారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైరనమన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మున్సిపాల్ మాజీ చైర్మన్‌సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు

**వచ్చేనెల రెండవ తేదీ వరకు ఆధ్యాత్మిక వేడుకలు**

**రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తజనం.**

**కరుణగిరి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం**

**కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు**



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవములు వచ్చేనెల రెండవ తేదీ వరకు జరుగుతున్నాయన్నారు. ఈ వేడుకలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నుంచి వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలియజేశారు. ఈనెల 27 గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్.సి.యం ఖమ్మం మేత్రరాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాకావిష్కరణ చేసి దివ్య బలి పూజతో మహోత్సవములను ప్రారంభించనున్నారని తెలిపారు. ఈనెల 28వ తేదీ శుక్రవారం ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఎస్ వి డి ఫాదర్ బెన్నీ చే ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రసంగం, స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీన ఖమ్మం మేత్రరాసనం విశ్రాంత పీఠాధిపతి మైపన్ పాల్ చే ప్రత్యేక దివ్య బలి పూజ ఉంటుందన్నారు. కరుణామయని రథంతో ప్రదక్షణ, తప్పిపోయిన కుమారుడు నాటక ప్రదర్శన ఉంటుందని ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు. చివరి రోజు మార్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం కర్నూలు పీఠకాపరి డిడి గోరంట్ల జ్యానేష్ , ఖమ్మం మేత్రారాసనం పీఠాధిపతి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ , మత గురువుల ఆధ్వర్యంలో పండుగ సమిష్టి దివ్య బలి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దివ్యపూజ అనంతరం పురుషులకు ,మహిళలకు విడివిడిగా కోలాటం పోటీలు నిర్వహిస్తామని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందని , నాలుగు రోజులపాటు జరిగే కరుణగిరి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని , వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు.




## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

*ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్ త్యాగరాజన్ కూడా కుమార్ అన్నారు. బుధవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రజలకు అక్షరాస్యతా పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటిపై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, బీమా సదుపాయం,తదితర బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రజలు బ్యాంకుకు సంబంధించిన ఏటీఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నిరూప, క్యాషియర్ కిరణ్మయి, మహేష్, బ్యాంకు మిత్రులు లావణ్య, రాజ్యలక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బస్వాపురం ప్రాజెక్టుకు 300 కోట్లు కేటాయించి పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వము బస్వాపురం రిజర్వాయర్ కు తక్షణం సహాయం కింద 300 కోట్ల కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వ వరకు కాల్వను పూర్తి చేయడానికి 6 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి పరిధిలోని చెరువును, చౌకులతండా దగ్గర నిర్మాణం అవుతున్న కాలువను రైతులతో కలిసి పరిశీలించారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి పాండాల ఆంజనేయులు, నాయకులు తెల్జూరి మాణిక్యం, రైతులు ఎర్ర మహేష్ , మేడబోయిన బాలయ్య , ముత్తయ్య, పెద్దగోల్ల సుదర్శన్, బాలయ్య , జిన్నా రామచంద్రం , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఆంజనేయ మాలలు ధరించిన భక్తులు

*మోత్కూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కొండాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కొండాపురం గ్రామ యువకులు శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆంజనేయ మాలలు ధరించారు నేటి నుండి 41 రోజుల వరకు ఆంజనేయ స్వామి మాలలు ధరించి చాలా నిష్ఠగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో నిత్యం పూజలు చేస్తారు రోజుకి ఒకేసారి తిను పదార్థం తీసుకుంటూ పండ్లు లేదాఫలహారాలు తింటూ ఉదయం సాయంత్రం ఆంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు 41 రోజులు అనంతరం సీతారామ కళ్యాణం వరకు మాలలు ధరించి భక్తులు ఉంటారు భక్తులకు నచ్చిన ఆలయంలో 41 రోజుల తర్వాత పూజలు అనంతరం మాలలు తొలగిస్తారు ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులకు గ్రామ పెద్దలు యువకులు మహిళలు భక్తిశ్రద్ధలతో నీరాజనాలు పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పారునంది సూరి శర్మ ఆలయ కమిటీ చైర్మన్ నీల వెంకటేశం మాలలు ధరించిన భక్తులు మొలకల రమేషు మన్నె వెంకటేశు ( శాంతి) మొలకల మధు మొలకల పెద్ద వెంకటయ్య నీల యాకయ్య మొలకల వెంకటేశు మన్నె నరసింహ మన్నె సత్తి మన్నె రాములు మన్నె బుచ్చి రాములు మన్నె కరుణాకర్ పుర ప్రముఖులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు



## ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఎంపిక చెల్లదు

*మోటకొండూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

మార్కెట్ కమిటీ పరిధిలోని కాటపల్లికి గ్రామానికి చెందిన పచ్చిమట్ల మదార్ గౌడ్ ను ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడం చెల్లదని హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం తీర్పునిచ్చింది. గత ఆగస్టు 31న మార్కెట్ కమిటీ 656 జీ ఓ ప్రకారం పచ్చిమట్ల మధర్ గౌడ్ ను వైస్ చైర్మన్ గా ఎంపిక చేశారు అయితే తుర్కపల్లి మండల టిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ హై కోర్టులో పిటిషన్ వేయగా విచారించిన హైకోర్టు బెంచ్ మోత్కూర్ మార్కెట్ పరిధిలో ఉన్న వ్యక్తిని ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నియామకం చెల్లదని ఉత్తర్వులు జారీ చేశారు.

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:*



శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని మక్త అనంతారం గ్రామంలో బుధవారం జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యాంగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి నాయకులు దూదల మధు, కేలంధర్, వెంకటేష్, బాల నర్సింహ్మా, ధర్మబోయిన జంగయ్య, శ్రీరాం జంగయ్య, గ్యార పెంటయ్య, మారబోని వర్మ, పుట్ట జనార్ధన్, పసులాది శ్రీనివాస్, గ్యార సుధాకర్, ధర్మా బోయిన పెంటయ్య, దొంతన బోయిన వెంకటేష్, పసులాది శేఖర్, ధర్మబోయిన శ్రీను, బొక్క రవికుమార్, బత్తుల రాజు తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన రామలింగేశ్వర స్వామిఆలయం

*మోత్కూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

శివరాత్రి పర్వదిన సందర్భంగా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కాకతీయులనాటి శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయంలో బుధవారం శివనామస్మరణంతో మార్మోగాయి శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం నుండే భక్తులు వందల సంఖ్యలో ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు సాయంత్రం సరికి వేల సంఖ్యలతో ఉదయం నుండి ఉన్న ఉపవాసాన్ని సాయంత్రం ఆలయంలో పూజల అనంతరం ఉపవాక్ష దీక్ష విరమించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా ఏర్పాట్లు చేశారు సాయంత్రం భక్తులతో ఆలయం ఆలయ ప్రాంగణం భక్తజనందోహంతో కిటకిటలాడింది శివనామస్మరణంతో భక్తులు ఓం నమశ్శివాయ అని నామస్మరణం చేస్తూ పూజలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పుర ప్రముఖులు శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*




నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సూర్యాపేట జిల్లా సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ బుధవారం సందర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సె ంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వా రా పోలింగ్ ప్ర క్రియను జరి పిం చాల్సిన తీరు గురి ంచి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పో లింగ్ సామాగ్రి గు రించి ప్ర యో గా త్మకంగా వివ రిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఆర్టీసీ బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చే రుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో 2664 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావ రణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలతో పాటు అదనపు సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి రాంబాబు , ఆర్డిఓ వేణుమాధవ్, పోలింగ్ సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.

# క్వారీ నిర్మించోదని ధర్నా

తిరుమలగిరి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని సర్వే నెం.98లో మైనింగ్ పనులు ఆపాలని బుధవారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండ గ్రామంలో సర్వే నెం.98లో ఎలాంటి గ్రామ సభ ఆమోదం లేకుండా పటేల్ అండ్ కంపెనీకి లీజుకు ఇచ్చారని ఆరోపించారు. ఈ మైనింగ్ వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతారని, మైనింగ్ లీజుకు ఇచ్చారని ఆరోపించారు. ఈ మైనింగ్ వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతారని, మైనింగ్ గ్రానైట్ రాయి తీయడం వల్ల బోరు, బావులు పూర్తిగా ఎండి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ పక్కనే ఉన్న రైతు వేదిక, సిగ్గేషన్ షెడ్డు, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డులు పూర్తిగా దెబ్బ తింటాయని అన్నారు. చుట్టు ప్రక్కల ఉన్న పేద రైతులు ఈ గుట్ట పైనే పశువులను, జీవాలను మేపుకుంటారని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో ప్రభుత్వం రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం శంకుస్థాపన కూడ చేశారని అన్నారు. మైనింగ్ తీస్తే పాఠశాల భవనాలు, పిల్లలు ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రభుత్వం వెంటనే మైనింగ్ పర్మిషన్ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నీరటి ప్రవీణ్, ముత్యాల సోమయ్య, గొడుగు సోమనర్సయ్య, అంజయ్య, రమేష్, యాదగిరి, వెంకన్న, చంద్రయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

తుంగతుర్తి ఫిబ్రవరి 26. ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. శివ నామస్మరణలతో శివాలయాలు మారుమోగాయి. శివాలయాలు ఉదయం నుంచి భక్తులతో కిట కిట ఆడాయి భక్తులు ఇబ్బందులు పడకుండా టెంటు వేసి మామిడి తోరణాలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలు ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రెండు శివాలయాలు భక్తులతో జనసంద్రంగా మారింది వందల సంఖ్యలో స్వామివారిని దర్శించుకునే మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పురుషులు పిల్లలు తేడా లేకుండా శివాలయాన్ని దర్శించుకుని మహా శివుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల వద్ద జాగరణ కోసం ఆలయ నిర్వహకులు ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారుల సమక్షంలో అభిషేకాలు నిర్వహించారు ఉదయం పూట స్వామివారికి పల్లకి సేవ సాయంత్రం పూట స్వామివారిని వైభవంగా ఊరేగించారు. ఈ మేరకు భక్తులు మట్టితో చేసిన శివలింగాలు ప్రమిదలు వెలిగించి ఆలయ ప్రాంగణాల వద్ద జాగరణ పాటించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులుశంకరమంచి శేషు శర్మ. కాటూరి రామాచార్యులు. బ్రహ్మశ్రీ అనంతరామ శర్మ. ఆలయ ప్రధాన అర్చకుడు.ఎర్ర హరికిషన్. లతోపాటు సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జ సురేష్. లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

.నూతనకల్.. ఫిబ్రవరి 26 ప్రభాత వార్త.



.వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తి చేయుటకు అన్ని ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు వారు తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు భద్రత ఏర్పట్ల కొరకు పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి చేరుకున్నట్లు వారు తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్న ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 41 మంది కాగా పురుషులు 32 మంది, స్త్రీలు 9 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు.

# శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

.నూతనకల్.. ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



.మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంతో పాటు,మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, పెదనెమిల గ్రామంలోని శ్రీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి,యడవెల్లి, మిర్యాల,బికుమళ్ల,చిల్పకుంట్ల, లింగంపల్లి,మాచినపల్లి,దిర్శన పల్లి గ్రామాలలోని శ్రీ శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి ఆలయాలు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.భక్తజనులు మహాశివరాత్రిని పురస్కరించుకొని వేకువ జాముననే మేల్కొని మంగళ స్నానాలను ఆచరించి దేవాలయాలకు చేరుకొని ఆ పరమశివునికి ప్రత్యేక పూజలైన కుంకుమార్చన,పుష్పార్చన, పాలాభిషేకాలు,పెరుగాభిషేకాలు, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు బిల్వ, మారేడు దళాలతో పరమశివుని పూజించారు.ఈ సందర్భంగా మండలంలోని ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస, జాగాహరన దీక్షలను ప్రారంభించారు.బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని దానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను,భక్తుల దర్శనార్థం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్లు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

తుంగతుర్తి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు మండలంలోజరిగే ఎన్నికలకి సర్వం సిద్ధం చేసినట్లు తుంగతుర్తి తాసిల్దార్ దయానందం తెలిపారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో మండలంలో మొత్తం 54 మంది ఉపాధ్యాయులు ఓటరుగా నమోదయి ఉన్నారని తెలిపారు ఇందులో 45 మంది పురుష ఓటర్లు 9మంది స్త్రీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు






# ఎమ్మెల్సీ ఎన్నికలకు అంత సిద్ధం

తిరుమలగిరి ఫిబ్రవరి 26 ప్రభాత వార్త



వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల తహసిల్దార్ హరి ప్రసాద్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తి చేయుటకు అన్ని ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు వారు తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు భద్రత ఏర్పట్ల కొరకు పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ బూత్ 141 జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ తిరుమలగిరి మండల కేంద్రానికి చేరుకున్నారు . ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్న ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 59 మంది కాగా పురుషులు 47మంది, స్త్రీలు 12 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు. రూట్ నెంబర్ 2 సెక్టార్ ఆఫీసర్ తాసిల్దార్ గారు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పక్కన్దబ్బదిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.పిబ్రవరి 27 గురువారం నిర్వహించే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించే సూర్యాపేట ఏవియం పాఠశాల, మోతే,చివ్వేంల, ఆత్మకూర్ (యస్ ) ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు .పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న అన్ని ఓట్లు పోల్ అయినా సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ ముగించకూడదు అని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, హరి చంద్రప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త,ఫిబ్రవరి 26*

మండలంలోని నక్కలపల్లి గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పార్వతీ సహిత జలారామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పూజాది కార్యక్రమాలలో భాగంగా స్వామి వారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ మాజి చైర్మన్ బండ నరెందర్ రెడ్డి.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు వుండాలని,ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని కోరుకున్నారు.ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో మాజి సర్పంచ్ ఈద మాధవి నర్సింహా,మాజీ ఎంపీటీసీ కనుకు అంజయ్య, మాజీ వార్డ్ సభ్యులు గుత్తా కరుణాకర్ రెడ్డి ,నాయకులు వరికుప్పల వెంకన్న, శ్రీనివాస్,గ్రామ ప్రజలు,శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకోవాలి

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 26*

నార్కెట్పల్లి పట్టణ చికెన్ సెంటర్ దుకాణం దారులు మరియు కోళ్ల ఫారాల యజమానులు చనిపోతున్న కోళ్ళను బస్తాలలో వేసి రోడ్డు వెంబడి ఊరు బయట వేస్తున్నారని అలా వేయడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తాయి కావున కోళ్ల దుకాణం దారులు, యజమానులు తమ వద్ద ఉన్న కోళ్ళు గనుక చనిపోతే వెంటనే గ్రామ పంచాయతీకి తెలిపినచో ట్రాక్టర్‌ను పంపించి వాటిని ఆవాసాలకు దూరంగా ఖననం చేయిస్తామని గ్రామ పంచాయితీకి సహకరించి ప్రజల ఆరోఆ్యలను దృష్టిలో ఉంచుకుని బాధ్యాతగా తమకు తోడ్పడాలని నార్కట్‌పల్లి గ్రామపంచాయితీ కార్యదర్శి సుభాన్ ఒక ప్రకటనలో కోరారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

:చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, హెచ్ఎంగా ఇతర ఉన్నతాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా పాఠశాల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తోటి విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులు చక్కగా బోధించి మైమరిపించారు. ప్రిన్సిపల్ గా వీరమల్ల హర్షిణి, కరస్పాండెంట్ గా మాంకాల గౌతమ్, జిల్లా కలెక్టర్ గా అరూరి వివేక్, అడిషనల్ కలెక్టర్ గా మాంకాల రణదీప్, జడ్పీ చైర్మన్ గా కత్తుల రీతు, విద్యాశాఖ మంత్రిగా వలిగొండ చరణ్ తేజ్, ఎంపీగా సాహు నిర్మల్, ఎమ్మెల్యేగా మహమ్మద్ అబూజార్, జిల్లా విద్యాధికారిగా వీరమల్ల శ్రీరామ్, మండల విద్యాధికారిగా దాసర్ల వర్షిత, ఎంపీడీవోగా హర్షవర్ధన్ తోపాటు పలువురు ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను అద్భుతంగా పోషించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అరూరి రాజు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు ఎ. స్వరూప, వి. సంగీత, డి. సుజాత, ఆర్. స్రవంతి, జి. మాధవి, ఎస్. ప్రవళిక, జి. సుమలత, ఎ. ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని అండాలు, గుంటోజు పద్మ, సుంకరి రాములమ్మ, సుంకరి అలివేలు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ. 10వేలు చొప్పున పంపించిన రూ.40వేలు ఆర్థిక సాయాన్ని ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ పట్ల జానార్ధన్, నాయకులు జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ట్రస్ట్ సభ్యుడు ఉయ్యాల నరేష్, వెలిమినేటి హరిప్రసాద్, మేడబోయిన శ్రీను, నడింపల్లి నర్సింహా, అనంతుల శంకర్, బోయ స్వామి, మాదగోని నరేష్, వేముల లింగయ్య, కురుపటి రాజు, జాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల గుళ్ళకు విరాళం...

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26*



నార్కట్పల్లిలో పునః నిర్మిస్తున్న గ్రామదేవతల ఆలయాల నిర్మాణానికి చెరువుగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరువుగట్టు ఆలయ మాజీ ధర్మకర్త రేగట్టే నరసింహారెడ్డి రు.30,000 విరాళం అందించారు.వారి దాతృత్వానికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, రాధారపు బిక్షపతి, లింగాల రాములు, సామ కొండల్ రెడ్డి,ఇడుకుళ్ళ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఉషయ్య

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26*



మండలంలోని బ్రాహ్మణ వెళ్ళంల గ్రామ ఉపసర్పంచ్ వెల్లంల గోపాల్ రెడ్డి నానమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య.నివాళులు అర్పించిన లో మాజీ ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిరుమర్తి ధర్మయ్య,పల్లె నరేందర్ రెడ్డి,కొంపల్లి సైదులు,బొడిగ స్వామి,సోమనబోయిన మధు,చాడ రాజిరెడ్డి, విశ్వనాధుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులుగా

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో విద్యార్థులు అధికారులుగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దుర్గాప్రసాద్ మరియు రాష్ట్రపతిగా కనుక్కు శ్రీజ విధులు నిర్వహించారు.ఇది మా జీవితంలో ఎంతో స్ఫూర్తిదాయకమని విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చదువు, ఆటలు పాటలతో పాటు సామాజిక స్పృహను కల్పించే ఉద్దేశంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులలోని అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్ మరియు భవిష్యత్తు లక్ష్యాలను ఎలా ఎన్నుకోవాలో తెలియజేయడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్,చైర్మన్ మట్ట సబిత,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







# వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శివాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం బుధవారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆసీనులను చేసి ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ కల్యాణోత్సవం నిర్వహించారు. నేత్రపర్వంగా సాగిన ఆదిదంపతుల కల్యాణ క్రతువు వీక్షించి భక్తులు తరించారు. కట్నకానుకలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహిళలు స్వామివారికి అభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో నారాయణ, మధుసూధన్ గుప్తా, మర్రి గోపాల్ రెడ్డి, ఎదుళ్ల రఘుపతి రెడ్డి, ముద్దసాని రమణారెడ్డి, తెల్సూరి సైదులు, పొట్లపల్లి నర్సింహ, రాంరెడ్డి, సిల్వేరు నర్సింహా, గుజ్జరి యాదగిరి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మర్రి కల్పన

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి యాదగిరి యశోద దంపతుల కుమార్తె మర్రి కల్పన జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైందని నల్లగొండ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శి ఇమామ్ కరీం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని హాకీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన కల్పన జాతీయ పోటీలకు ఎంపికైందన్నారు. మార్చి 1 నుండి హర్యానా రాష్ట్రంలో జరుగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. కల్పన చిన్నప్పటి నుండి హాకీ ఆటపై మక్కువ పెంచుకొని శిక్షణ పొంది ఆటలో మెరికగా తయారైంది. ఎక్కడ పోటీలు జరిగినా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు 18 సార్లు జాతీయ స్థాయి, 24సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకుంది. కల్పన జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ కార్యదర్శి శ్రీనివాసులు, సూర్యాపేట హాకీ కార్యదర్శి లింగయ్యతో పాటు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నల్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు,26ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

ఎస్ఎల్‌బిసి టన్నల్ ప్రమాద సంఘటన దురదృష్టకరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.అధికారులు గత 5 రోజులగా సహాయ చర్యలు చేపడుతున్నారు.సహాయక చర్యలు చేపడతున్న అధికారులతో సమావేశం నిర్వహించి ఘటన తీరు,చేపడుతున్న సహాయక చర్యలు,ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు.అధికారులు చేపడుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో తనకు ఉన్న అనుభవంతో ఈ సమస్యనుండి బయటపడడానికి దేశవ్యాప్తంగా ఉన్న నిష్ణాతులతో మాట్లాడుతున్నట్లు,దీంట్లో ఎక్స్‌పర్ట్ అయిన హర్పాల్‌సింగ్‌తో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు.ఈ సంఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దగ్గరుండి సహాయక చర్యలపై సమీక్షిస్తున్నారని తెలిపారు.ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు ట్రోల్ చేయడం బాధాకరమని అన్నారు.10 సంవత్సరాలుగా ఎస్ఎల్‌బిసికి ఏమీ చేయని బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు.ఈ ఘటనపై హరీష్‌రావు ఇక్కడికి వచ్చి రాజకీయం చేయవద్దని,సహాయక చర్యల వాతావరణాన్ని చెడగొట్టవద్దని అన్నారు.

## దేవస్థానానికి దాతల సహకారం

రామన్నపేట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



రామన్నపేట పట్టణంలోని సుప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అభివృద్ధికి భక్తులు బుధవారం తమ వంతు సహకారాన్ని అందించారు. పట్టణ కేంద్రానికి చెందిన పస్పా మురళి ఆలయానికి సీసీ కెమెరాను సహకారం అందించగా అలాగే దేవస్థానంకు సౌండ్ పుంగలు అమంచి వెంకటేష్, ఏనూతల నాగప్ప లు తమ వంతు సహకారాన్ని అందించారు. దాతల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి జరుగనున్నదని ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాజశేఖర్, కొంపెల్లి సుదేశ్, కానుగంటి మునీష్వర్ , రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన అన్నదమ్ములు గూడూరు చంద్రశేఖర్(32),గూడూరు మత్స్యగిరి(28) సోమవారం రాత్రి మేడ్చల్ జిల్లా కీసరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ. 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల ప్రధాన కార్యర్శి మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య గౌడ్, కర్రే ఐలయ్య, కప్పే వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నరసింహారెడ్డి,తాళ్లపల్లి నర్సయ్య, గుండా కోటిలింగం,గురుకు యాదగిరి,బూడిద ఆంజనేయులు, బూడిద లింగం,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బండి నరేష్,ఆత్మకూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు,గ్రామ యూత్ అధ్యక్షులు యముడాల ఆంజనేయులు,సోషల్ మీడియా కన్వీనర్ తాళ్లపల్లి సాయికుమార్, యూత్ సభ్యులు వల్లందాస్ మధు, బొంగు రమేష్,గుర్రం రవి,బూడిద మహేష్,కప్పే అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే... మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గుర్రం లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందారు. వారి పార్థివ దేహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగడ సానిభూతి తెలియజేస్తూ సిపిఎం పార్టీ తరపున రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జమ్ముల శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు రాంరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, లోడి గోపాల్ గౌడ్, నాని రాజిరెడ్డి, సంఘపాక స్వామి, కొమ్ము ఎల్లయ్య, ఎస్ కే మహమ్మద్, ఎస్ కే హైమద్, కానుకుంట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ఖర్జూర ప్రసాదం పంపిణీ

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా బుధవారం పట్టణ పరిధిలోని15 దేవాలయాలలో భక్తులను ఉద్దేశించి ఖర్జూర ప్రసాదం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి,వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్, కుక్కటపు వెంకటేశ్వర్లు, సోమచంద్రగుప్తా, పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం చైర్మన్ కొల్లూరు రాజు, నాగరాజు పంతులు, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తి,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

రామన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి మండల కేంద్రంలోని శివాలయం తో పాటు నిదాన పెల్లి గ్రామంలోని మల్లన్న గుట్టపై అలాగే జనం పెల్లిలోని శివాలయంలో తోపాటు పలు గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దేవదేవుని పూజించి పలు అభిషేకాలు చేపట్టారు

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

మహాశివరాత్రి ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలను శివాలయాలలో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి, కొరటికల్ లో శంభు లింగేశ్వర స్వామి, రహీంఖాన్ పేటలోని మహాలింగేశ్వర స్వామి, కూరెళ్లలో త్రిముఖ ఆలయ శివాలయలలో తెల్లవారుజాము నుంచే శివాలయంలో భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచి బారులు తీరారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామిని దర్శించుకుని అభిషేకాలు, పూజలను నిర్వహించారు. పలు ఆలయాలలో సామూహిక వ్రత పూజలు చేశారు.

# కమనీయంగా శివపార్వతుల కల్యాణం

కట్టంగూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రజలు, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వంలో భాగంగా గత రెండు రోజుల నుంచి సన్నాయి మేళం డప్పు వాయిద్యాలతో భక్తులు,కోలాట బృందాలతో, భక్త భజన మండలి, ఆలయ కమిటీ సభ్యులతో విగ్రహాలను మోస్తూ స్వామివారి జోడు సేవ, ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తులు, ఆలయ కమిటీ నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున నుంచే పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామివారికి అభిషేకం. పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడు, నాగదేవతల దర్శనంతోపాటు శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, వండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అవరణలోని నవగ్రహాల విగ్రహాలను దర్శించుకున్నారు. రాత్రి కళ్యాణ మండపంలో పురోహితులు వేదమంత్రాలు మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ఆలయాల్లో జరిగిన పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్ గౌడ్, చెరుకు నాగరాజు, యర్కల మురళి, జంజిరాల భాను, యర్కల గణేష్, అలయపూజారులు కొటారు సత్యనారాయణశర్మ, రామడుగు శ్రీనివాస్ శర్మ, పెండ్యాల శివప్రసాద్ శర్మ, నర్సింగోజు బిక్షమాచారి, ఆలయ ధర్మకర్తలు రేణికుంట్ల ఉపేందర్ శ్రీదేవి దంపతులు, రేణికుంట్ల ఉమామహేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 26



విద్యార్థులే ఉపాధ్యాయులుగా అధికారుల వేషధారణలో వారి వారి బాధ్యతలను నిర్వర్తించి ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించకున్నారు.మండల కేంద్రంలోని ఎస్ పి ఆర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థుల వేషధారణలు మరియు అధికారులుగా,అనధికారులుగా, వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారని,ముందు ముందు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల,ఏకాగ్రత,కోల్పోకుండా లక్ష్యాల వైపు పయనించాలని,చదువుతోపాటు సంస్కారము విలువలతో కూడినటువంటి సమాజం ఏర్పడాలని సూచించారు.పాఠశాల ఫౌండర్, శ్రీపతి రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ గా ఏ.సాత్విక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్గా అంకుష్ రెడ్డి,డైరెక్టర్లుగా రామ్ తేజ్ రెడ్డి, ఎడ్యుకేషన్ మినిస్టర్గా శరణ్య, హోమ్ మినిస్టర్గా బి.రవలి,చీఫ్ మినిస్టర్ గా కే.శ్రీజ,ప్రధానమంత్రిగా జి.శివానిలు తమ తమ పాత్రలకు తగినట్టుగా చక్కని అభినయాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విష్ణుమూర్తి, ఉపేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

రామన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మాపురం మూసి బ్రిడ్జి కింద అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు స్థానిక ఎస్సై మల్లయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 25న మధ్యాహ్న సమయంలో మేస్త్రి పని విషయంలో వేములకొండ గ్రామానికి చెందిన కొలగాని మహేష్ 58 సంవత్సరాలు లక్ష్మాపురం గ్రామానికి రాగ సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో మృతుని భార్య అదే రోజు రాత్రి సుమారు 9 గంటల ప్రాంతాల్లో అతనికి ఫోన్ చేయగ తాను ఇంటికి వస్తున్నట్లు తెలిపాడని మరుసటి రోజు వరకు రాలేదని ఆమె తెలిపినట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 26న లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల నరసింహ ఆరోజు ఉదయమే వాకింగ్కు వెళ్లడంతో మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారని ఈ విషయంపై పోలీసులు ఆరా తీయగా మృతుడు వేములకొండ గ్రామానికి చెందిన కొలగాని మహేష్ అని గుర్తించినట్లు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు



